

# ప్రజాజ్యోతి

## ఖమ్మం

శనివారం 6-4-2024 పేజీలు : 6


ఎండలు రారెత్తిస్తున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో సగటు న 40 డిగ్రీలకు పైనే నమోదవుతుండ టం, వడగాలులు, ఉక్కపోత ప్రారంభం కావడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఉదయం 9గంటలకే సూరీడు సుర్రుమం టుండగా.. మధ్యాహ్నం సమయంలో జనం ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకు తున్నారు. దీంతో రహదారులు నిర్మాను ష్యంగా కనిపిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే కూడళ్లు వెలవెలబోతున్నాయి. గతేడాది కన్నా ఈ సారి ఎండలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా.. మార్చిలో పగటి ఉష్ణోగ్రతలు 30 నుంచి 38 డిగ్రీలు నమోదవగా.. ఏప్రిల్‌లో తీవ్రత పెరుగుతూ వ స్తోంది. అత్యధిక ప్రగటి ఉష్ణోగ్రత 42 డిగ్రీలకు చేరుకుంది.

మిగతా 2లో...

# భగభగ..




- రారెత్తిస్తున్న ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి - 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు - బొగ్గుగని ప్రాంతాల్లో మరింత వేడిమి - ఆరెంజ్ అలర్ట్ జారీతో యంత్రాంగాలు అప్రమత్తం

## మధిరలో మల్లు భట్టి విక్రమార్క పర్యటన



మధిర ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం మధిర మండలాల్లో పర్యటించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ కుమార్తె వివాహం ఇటీవల జరుగ మర్లపాడు గ్రామంలోని ఆయన స్వగృహానికి చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా మర్లపాడు గ్రామంలో పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు అనంతరం తిరుగు ప్రయాణంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆత్కూరు చెక్పోస్ట్ వద్ద ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వాహనాన్ని స్థానిక పోలీస్ సిబ్బంది ఎన్నికల అధికారులు తనిఖీ కార్యక్రమాల భాగంగా ఆయన కాన్వాయ్ తనిఖీ చేశారు అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడి తిరిగి ప్రయాణం అయ్యారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కర్నాటరామారావు రంగా హనుమంతరావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముదిగొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి)




సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన గుండు రవి(56) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం ఖమ్మం వెళ్లి పనులు ముగించుకొని తిరిగి కోదాడ వైపు వెళుతుండగా వెంకటాపురం నేషనల్ హైవే రహదారిపై ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొని రోడ్డుపై పడటంతో తీవ్రగాయాలలై అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసులు కేసు నమోదు చేశారు.

# దివ్యాంగులకు వారి అవసరాలకు అనుగుణంగా అందించడంలో వైరా లయన్స్ క్లబ్



వైరా, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి): దివ్యాంగులకు వారి అవసరాలకు అనుగుణంగా వారికి కావలసిన సామాగ్రిని అందించడంలో లయన్స్ క్లబ్ వైరా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ అన్నారు. స్థానిక కొమిరిశెట్టి శ్రీధర్ ఇంటి వద్ద క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొమిరిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన దాతృత్వంతో వైరాకు చెందిన దివ్యాంగుడు ఎలగందుల కోటేశ్వరరావుకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ క్లబ్ లో కొమిరిశెట్టి శ్రీధర్ సభ్యత్వం తీసుకున్న మొదటి సంవత్సరమే క్లబ్లో ఉత్సాహంతో వివిధ రకాలైన సేవా కార్యక్రమాలు వారి కుటుంబ సభ్యుల శుభకార్యాల రోజులలో చేయడంతో పాటుగా వివిధ సందర్భాల్లో వివిధ రకాల ఆర్థిక సహాయాన్ని క్లబ్ కు అందజేయడం జరిగిందని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, నంబూరు రామారావు, తాడికొండ రాము, మరికంటి రాంగోపాల్, కట్ల సురేష్ వజినేపల్లి చక్రవర్తి, నూకల శ్రీనివాసరావు, వై.బుచ్చిరామారావు, నాళ్ళ గంగాధర్, కొమిరిశెట్టి కృష్ణ, లీలావతి తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త : యంగళ ఆనందరావు



బోనకల్, ఏప్రిల్ 05, ప్రజా జ్యోతి: స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు కొనియాడారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని షెడ్యూల్ కులాల అణగారిన వర్గాల హక్కులతో పాటు అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు .

ఈ కార్యక్రమంలో గార్లపాడు ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకిన పవన్, సిపిఐ మండల నాయకులు బోళ్ళ ప్రసాద్ రావు, వెంగళ సాగర్, మొండితోక రాజేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భగభగ..

**తారెత్తిస్తున్న ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి - బొగ్గుగని ప్రాంతాల్లో మరింత వేడిమి**

**ఆరెంజ్ అలర్ట్ జారీతో యంత్రాంగాలు అప్రమత్తం**



**ఖమ్మం ఏప్రిల్ 4:** ఎండలు తారెత్తిస్తున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో సగటు న 40 డిగ్రీలకు పైనే నమోదవుతుండ టం, వడగాలులు, ఉక్కపోత ప్రారంభం కావడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఉ దయం 9గంటలకే సూరీడు సుర్రుమం టుండగా.. మధ్యాహ్నం సమయంలో జనం ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకు తున్నారు. దీంతో రహదారులు నిర్మాను ష్యంగా కనిపిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే కూడళ్లు వెలవెలబోతున్నాయి. గతేడాది కన్నా ఈ సారి ఎండలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా.. మార్చిలో పగటి ఉష్ణోగ్రతలు 30 నుంచి 38 డిగ్రీలు నమోదవగా.. ఏప్రిల్లో తీవ్రత పెరుగుతూ వ స్తోంది. గురువారం ఉమ్మడి జిల్లాలో అత్యధి క ప్రగటి ఉష్ణోగ్రత 42 డిగ్రీలకు చేరుకుంది. అ ఎండలు పెరుగుతుండటంతో జన సంచారం లేక రోడ్ల పక్కన చిరువ్యాపారాలు మంద గించాయి. దీంతో ఆ పేద, చిరు వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు. ఈ క్రమంలోనే పండ్లు, పండ్ల రసాలు, కొబ్బరి బొండాలు, మజ్జిగ, అంబలి, సోడ తదితర పానీయాలకు డిమాండ్ పెరిగింది.

**పెరుగుతున్న వడదెబ్బ బాధితుల సంఖ్య**

ఎండల తీవ్రత, ఉక్కపోత, వడగాలుల వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందు వల్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులు, వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పటికే వడదెబ్బబారిన పడుతున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా బయట పనులకు వెళ్లే కార్మికులు, ఉపాధి కూలీలు ఎక్కువగా అనారోగ్యం పాలవుతున్నారు. ఉష్ణోగ్రతల తీవ్రత వల్ల వృద్ధులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధడుతున్నవారు అస్వస్థతకు గురవుతున్నారు. ఈ క్రమంలో అన్ని జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వేసవి కాలంలో వచ్చే వ్యాధులపై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేసి ఎండబాధితులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని బొగ్గుగని ప్రాంతా లైన భూపాలపల్లి టౌన్, తాడిచెర్ల, గణపురం మండలంలోని మాధవరావుపల్లె ఓపెన్ కాస్ట్లు, వాటి పరిసరాలు నిప్పుల కుంప టిని తలపిస్తున్నాయి. సహజంగా బొగ్గునిల్వలు, ఓపెన్కాస్ట్లు ఉన్న చోట వేడిమి ఎక్కువగా ఉంటుంది. దీని కితోడు ఎండలు మండిపోతుండడంతో స్థానికులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఉష్ణోగ్రతలు ఇలాగే పెరుగుతూ పోతే నీటితో ఈ ప్రాంతాలను చ ల్లబరచాల్సి ఉంటుంది. అలాగే సిబ్బందికి సెలవులు ప్రకటించాల్సి న పరిస్థితి వస్తుంది.

# రంజాన్ మతసామరస్యానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ





**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ముస్లిం యువత శుక్రవారం షేక్ సలీం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఇఫ్తార్ విందు కార్యక్రమాని కి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివ రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ముస్లిం యువతను ఉద్దేశించి చావా శివరామకృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు అందరూ కలిసి ఉపవాస కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం షేక్ సలీంకు పండ్లు తినిపించారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు రాయల రాజా, పోట్ల కిరణ్, రావూరి యాకోబ్ రావు, దొడ్డ గురవయ్య, చామకూరి శ్రీనివాసరావు, జాల కిరణ్, షేక్ మసూద్, షేక్ నజీర్, షేక్ పాషా, షేక్ మైబూబ్, షేక్ రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి :**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శుక్రవారం కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు అనంతరం సభ జరిగింది కేవీపీఎస్ మండల అధ్యక్షులు సోమపొంగు రాము అధ్యక్షతన జరిగింది. పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ దళిత ఉద్ధరణ కోసం ఆ రోజుల్లో కృషి చేసిన మహనీయుడని దేశ ఉప ప్రధానిగా ఎన్నో చట్టాలు తీసుకొనిరాటంలో కీలకపాత్ర పోషించారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకోవడం కోసం అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను సోమపొంగు రాము, శంకర్, కె కుటుంబరావు, శ్రీనివాస్, లోకేష్, కే ఉప్పలయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**కల్లూరు ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):**



స్వాతంత్ర సమరయోధులు,భారత మాజీ ఉప ప్రధానమంత్రి కీర్తిశేషులు బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి వేడుకలను మండలంలోని దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిరుపేదలకు అల్పాహారంగా పులిహోర అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశానికి, అణగారిన వర్గాలకు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను మరువలేమని అన్నారు. ఆయన జీవితం ఎంతోమంది జీవితాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడటంలో సందేహం లేదని తెలిపారు.అటువంటి మహనీయుని జయంతి వేడుకలను దళిత సంఘాల ఐక్యవేదికగా నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు. నల్లగట్ల కోటేశ్వరరావు, యంగల సురేష్, పరిగడుపు రాము,మేకతోట్టి పుల్లయ్య, బైర్ల కాంతారావు, కంచపోగు సురేష్,యంగల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటి, ఖమ్మంపాటి పుల్లారావు,కొరకొప్పు ప్రసాద్, రాయల సుందరం,జానపాటి రోజ్ వేణు,మండల నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## BRsకు బిగ్ షాక్.

### కాంగ్రెస్ కండవ కప్పిననాగులవంచ సొసైటీ చైర్మన్..

**చింతకాని. ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి)**



తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగులవంచ సొసైటీ చైర్మన్ పాతర్లపాడు నివాసినల్లమోతు శేషగిరి ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోడం వీరయ్య గారు కాంగ్రెస్ నాయకులు రాయల్ నాగేశ్వరావు గారు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య గారు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు గారు చింతకాని అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ గారు చింతకాని మండల కిసాన్ శీలా అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున గారు పాతర్లపాడు ఎంపీటీసీ ప్రసాదరావు గారు పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య గారు గ్రామ శాఖ అధ్యక్షుడు బి శేషగిరిరావు గ్రామ ఎస్సీ సేల్అధ్యక్షుడు అయితే మా ఆనందరావు చింతకాని మండల యువజన కాంగ్రెస్ నాయకులు%=ని% పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి చిన్నబ్బాయి మద్దినేని నాగేశ్వరరావు తాళ్లూరు బాలాజీ కొత్తపల్లి బోసు బాబు పిల్లర్ మరి సత్యనారాయణ చెరుకుపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మధిర మండలంలో పర్యటించిన తుంబూరు దయాకర్ రెడ్డి, డా.కోట రాంబాబు

**మధిర ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**

మధిర మండలంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కుమార్తె వివాహం ఇటీవలే జరుగగా ఆయన స్వగ్రామం మండల పరిధిలోని మర్లపాడు చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఆర్.వి సత్యనారాయణ కుమారుడు వివాహం జరుగగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో మాటామంతి నిర్వహించి విషయాలను చర్చించారు

# బిజెపి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం సత్యా గ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు రైతుల సమస్యలు తీరుస్తామని తెలిపి రైతులను అరిగోస పెడుతున్నదని మండిపడ్డారు. వ్యవసాయాన్ని అప్పట్లో బీ అర్ ఎస్ ప్రభుత్వం దెబ్బతీస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందన్నారు . పంటలు ఎండి రైతులు అవస్థలు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక యాక్షన్ ప్లాన్ ఇవ్వకుండా రాజకీయం చేయడం అన్యాయమన్నారు. రైతుల పక్షాన బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. దేశానికి వెన్నెముక అయిన రైతుల ఆత్మ గౌరవం కోసమని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న వ్యవసాయానికి పెట్టుబడి, ఫసల్ యోజన వంటి అనేక అద్భుత పథకాలు రైతన్నలను ఆదుకుంటున్నాయని , అండ దండగా ఉంటున్నాయని ఆన్నారు. రైతు బిడ్డగా తనకు ఇక్కడి రైతుల కోసం ఒక విజన్ ఉందని, గిట్టుబాటు ధర రావడానికి, వ్యవసాయానికి డిమాండ్ పెరగడానికి సత్వర చర్యలు తీసుకో వాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయానికి డిమాండ్ పెరిగిందని కాబట్టి ఇక్కడ పామాయిల్ అభివృద్ధికి, హార్టికల్చర్ అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కిసాన్ మొర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. వరి ధాన్యం క్వింటాల్ కు రూ.500 బోనస్ వెంటనే ఇవ్వాలని అన్నారు. రెండు లక్షలలోపు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని, కరవుతో నష్టపోయిన రైతులకు రూ.25 వేల నష్టపరిహారాన్ని అందించాలని, అదేవిధంగా రైతు కూలీలకు రూ.12 వేలను బ్యాంకు అకౌంట్లలో జమ చేయాలని, రైతు భరోసా ద్వారా రూ.15 వేలను రైతులకు అందించాలని శ్రీధర్ రెడ్డి, వినోద్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు, అసెంబ్లీ ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావ కిరణ్ , కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లా రావు గౌడ్ , జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కాసాని సీతారామయ్య , జిల్లా కార్యదర్శి నరికుల వెంకటేశ్వర్లు , కిసాన్ మోర్చా జిల్లా నాయకులు మరియు జిల్లా పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి :పొన్నం వెంకటేశ్వరరావు

## అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ



**వైరా, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్, వైరా టౌన్, కొణిజర్ల మండలాల సంయుక్త సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో వ్యకాస వైరా మండలం కార్యదర్శి తూము సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ కార్మికులు, ఉపాధి కార్మికులు, దళితులు, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. పేదలు తినే ఆహారం మీద ఆంక్షలు పెడుతుందని, పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాలు నీరు కార్చి సంపన్నులక్న ఊడిగం చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే నూటికి 60 శాతం వ్యవసాయ ఆధారంగా పనిచేస్తున్న చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నూతన జీవోల ద్వారా రెండు పూటలా పని పద్ధతులు ప్రవేశపెట్టిందని, డ్రోన్ సిస్టం ద్వారా పని పర్యవేక్షిస్తూ రోజు కూలి 150 రూపాయలకు మించి ఇవ్వటం లేదని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి రద్దు చేసిన సమ్మర్ అలవెన్సులను పునరుద్ధరించాలని, రోజు కూలి కేరళ తరహాలో 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన మంచినీళ్లు, మెడికల్ కిట్టు, టెంట్లు ఏర్పాటు చేయాలని, బిజెపి అధికారంలోకి వచ్చాక గ్రామీణ ఉపాధికి ఏటేటా బడ్జెట్ తగ్గిస్తూ కూలీల సంఖ్యను కుదిస్తుందని, కేంద్ర బడ్జెట్లో మూడు లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ల సాధన కోసం ఉపాధి కూలీలు ఐక్యంగా పోరాడాలని, ఏప్రిల్ 14న రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ జయంతి గ్రామ గ్రామాన జరపాలని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి బిజెపి తెచ్చిన పేను ప్రమాదాన్ని దళితులు, పేదలందరికీ తెలియజేయాలని సూచించారు. ఉపాధి సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 21న ఖమ్మంలో జరుగు జిల్లా స్థాయి సదస్సుకు ఉపాధి మెట్లు, వాచర్లు, కూలి మేస్త్రిలు హాజరుకావాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్, మున్సిపల్ పట్టణాలలో కూడా ఉపాధి పనులు ప్రవేశపెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కూలీలకు సంవత్సరానికి రూ" 12,000, ప్రతి మహిళకు నెలకు రూ" 2500, పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు, సాగు భూములు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణ, సంఘం జిల్లా నాయకులు చింతపల్లి ప్రసాద్, బోలమాల యోహాను, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, షేక్ రెహనా, షేక్ మజీద్ బి, ఎస్.కే ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ వేణు



వైరా, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి): వైరా మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి కోసం చలివేంద్రాన్ని వైరా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు శుక్రవారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ ఎండలు మండుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైరా మున్సిపాలిటీలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎండ తీవ్రత నుండి రక్షించుకునేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 46వ జిల్లా మహాసభ

**-గత ప్రభుత్వం లాగానే విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న నూతన ప్రభుత్వం - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు**

**-భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికై ముందుకెళ్లాలి : ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు**




**ఖమ్మం ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 46 వ జిల్లా మహాసభలను ఘనంగా ఖమ్మంలో ప్రారంభించుకున్నారు ప్రారంభ సూచికగా జండా ఆవిష్కరణ చేసి అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది.తదనంతరం ప్రారంభలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు గారు మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం కోసం 23 ఏళ్ల వయసులోని సైతం చిరునవ్వుతో ముద్దాడినటువంటి భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తిని తీసుకొని విద్య రంగ సంస్థల పరిష్కారం కోసం ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.మహాసభలో ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు గారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగా విద్యారంగా నిర్లక్ష్యం చేసి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు డైట్ చార్జీలను ఇవ్వకుండా ఇదే రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది వారి మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ముందుకెళుతుందని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని 9 నెలలుగా డైట్ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని తెలియ చేశారు లేనిపక్షంలో విద్యార్థుల తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు.మరొక వక్త రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వీరభద్రం మాట్లాడుతూ విద్యారంగంలో సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాడే సంగం ఎస్ఎఫ్ఐ అని భవిష్యత్తులో ఇంకా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు వెంకటేష్ ,సరళ, సంగీత సహాయ కార్యదర్శి ప్రేమ్ కుమార్ , వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు వీరేందర్, వెంకటలక్ష్మి ,నాగరాజు, ఉమేష్ ,వరుణ్ , యశ్వంత్ వెంకటేశ్వర్ రెడ్డి నాయకులు శ్వేత, తిరుమల్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసి సస్పెండ్ చేయాలి

**- గిరిజనులు, పోలీసులు మధ్య పోడు భూముల ఘర్షణపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సామేలుపై అక్రమ కేసును ఎత్తివేయాలి**

**- పిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు**



**ఖమ్మం, ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి :** సత్తుపల్లి పోడు భూముల ఘర్షణ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి గిరిజనులు, గిరిజన మహిళలపై దుర్భాసలాడుతూ, విచక్షణారహితంగా దాడిచేసిన విషయంలో సదరు పోలీసులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని, పోడు భూము సాగు విషయంలో జరిగిన గొడవలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను బయటికి తెలియజేయాలని టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మద్దిశెట్టి అజయ్ బాబు మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గం బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, చంద్రాయపాలెం గిరిజనులు పోడు సాగు విషయంలో జరిగిన గొడవలో సీఐ తో పాటు వచ్చిన పోలీసులు సహనం కోల్పోయి గిరిజనుల పట్ల అసభ్య పదజాలంతో దుర్భసలాడుతూ విచక్షణ రహితంగా తలలు పగలకొట్టారని ఆరోపించారు. అదనపు పోలీసు బలగాలతో గిరిజనులు, గిరిజనుల మహిళలను పోలీస్ స్టేషన్లోకి తీసుకువెళ్లి విపరీతంగా కొట్టి దాడిచేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయడంతో పాటు సస్పెండ్ చేయాలని, నిజ నిర్ధారణకు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామ్యూల్ జిల్లాలో జన బలగం కలిగి మల్లు నందినికి ఎంపీగా అవకాశం ఇవ్వాలని పదే పదే డిమాండ్ చేయడం, పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇచ్చి ఆయన సేవలను గుర్తించాలని ప్రజల మధ్య బలంగా మాట్లాడుతున్న మద్దిశెట్టి సామేలుపై రాజకీయ కక్షతో అణచివేసే కుట్ర కొనసాగుతోందని, అందులో భాగంగానే శామ్యూల్ ను అక్రమకేసులో అరెస్టుచేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉమ్మడి జిల్లా ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయాధికారం ఎవరికీ ఎప్పుడూ శాశ్వతం కాదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఖమ్మం ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**
బాబూజీగా ప్రసిద్ధి చెందిన జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశా జ్యోతి . మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని భాజాపా పార్లమెంట్ కార్యాలయం లో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన బాబూజీ నడిచిన బాట.. ఆయన అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ వారి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ,రాష్ట్ర నాయకులు గంటెల విద్య సాగర్ , పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు ,ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, నున్న రవి కుమార్ అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య , దుద్దుకూరి వెంకటేశ్వర్లు, నెల్లూరి కోటేశ్వర రావు, చావ కిరణ్ ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి అర్బన్ టౌన్ అధ్యక్షులు కొమిలి శ్రీనివాస్ 1 టౌన్ అధ్యక్షులు పిల్లల మర్రి వెంకట్, దళిత మోర్చ అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, కందుల శ్రీకృష్ణ, రాము వల్లాల రమేష్, మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వస్తువులు ధగ్దం

**ప్రజాజ్యోతి - ఏన్కూర్ - ఏప్రిల్ 5**



మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి ఓ వ్యక్తి ఇంటిలోని ఫ్రిజ్ పెద్ద శబ్దంతో పేలిపోయింది, దీంతో ఇంటిలోనే ఎలక్ట్రానిక్ వస్తువులు స్మార్ట్ టీవీ, ఫ్యాన్లు ఇతర విద్యుత్ పరికరాలు ద్వంసం అయ్యాయి. పేలుడు దాటికి ఇంటిలోని గోడలు, స్లాబు బీటలు వారి ఇంటినిండా మంటలు అల్లుకున్నాయి.దీంతో పొగా దట్టంగా కమ్ముకుంది.దీంతో గ్రామస్తులు భయానికి గురయ్యారు. ఇంటిలో ఎవరు లేని కారణంగా త్రుటిలో ప్రాణాపాయం తప్పింది.

## మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాంకు నివాళులర్పించిను ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి**




రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 115వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఖమ్మం తెలంగాణ భవన్ లో శుక్రవారం ఉదయం లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు,బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కొండబాల కోటేశ్వరరావు, మేయర్ నీరజ తదితర ప్రముఖులతో కలిసి జగ్జీవన్ రాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రముఖులు శీలం శెట్టి వీరభద్రం,పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు."అమర్ హై అమర్ హై బాబూ జగ్జీవన్ రాం అమర్ హై", "సాధిస్తాం సాధిస్తాం జగ్జీవన్ రాం ఆశయాలు సాధిస్తాం"అంటూ నినాదాలు చేశారు.
ఎంపీ వద్దిరాజుకు సత్కారం. రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసి ఖమ్మం తెలంగాణ భవన్ కు విచ్చేసిన వద్దిరాజు రవిచంద్రను పార్టీ ప్రముఖులు శాలువాతో సత్కరించారు.రవిచంద్ర గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ సమక్షంలో పదవీ ప్రమాణం చేసిన విషయం తెలిసిందే.ఎంపీ వద్దిరాజు ప్రమాణ స్వీకారం తర్వాత బీఆర్ఎస్ ఖమ్మం పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ కు మొట్టమొదటి సారి విచ్చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎంపీ రవిచంద్రకు ఆత్మీయ స్వాగతం పలికి లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు,బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కొండబాల కోటేశ్వరరావు, మేయర్ నీరజ ప్రముఖులు శీలం శెట్టి వీరభద్రం, పగడాల నాగరాజు తదితరులు శాలువాతో సత్కరించారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న తాండ్ర వినోద రావు

**ఖమ్మం ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**
ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకి నిర్విరామ హరిత దీక్షా పరుడు పద్మశ్రీ దరిపెల్లి రామయ్య శుభాశీస్సులు అందజేసారు. శుక్రవారం ఖమ్మంలోని వినోద్ రావు క్యాంపు కార్యాలయాన్ని వనజీవి సందర్శించారు. అనంతరం వారిద్దరూ కలిసి కార్యాలయ ప్రాంగణంలో ఒక మొక్క నాటారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ-కోటికి పైగా మొక్కలను నాటి వాటిని బిడ్డలవలే పెంచుతూ, వృక్షాలను రక్షిస్తే.. అవి మనల్ని రక్షిస్తాయని అహర్నిశలు ప్రచారం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన వనజీవి దరిపెల్లి రామయ్య జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. 84 ఏళ్ల వయసులో కూడా తాను నమ్మిన సిద్ధాంతానికి పచ్చని బాట వేస్తున్న రామయ్య కృషిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవశ్యకత మనందరిపై ఉందన్నారు.



## మహనీయుల ఆశయాలను ఆచరించాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతం

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి



మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శు క్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కలెక్టర్ అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ఉంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పశు సంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి స్వరూప్‌కు ఘన నివాళి

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో తొలి తరం న్యూస్ రీడర్ కు జర్నలిస్టుల అంజలి**

ఖమ్మం ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి




దూరదర్శన్ తెలుగు తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి పట్ల జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఆనాటి బుల్లితెర న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ చిత్రపటానికి ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. దూరదర్శన్ ఛానల్ తెలుగులో వార్తలు చదివిన తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన చూపిన మార్గం నేటి జర్నలిజానికి మార్గదర్శకమని కొనియాడారు. భవిష్యత్ తరాలకు గుర్తుండే మహోన్నత వ్యక్తి శాంతి స్వరూప్ అని, ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం మాట్లాడుతూ శాంతి స్వరూప్ ఆనాడు న్యూస్ రీడర్ గా మంచి గుర్తింపు సంపాదించరని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. శాంతి స్వరూప్ మృతి పట్ల జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, పాల్గొన్నారు.

## నియోజకవర్గాల వారీగా ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు తరలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి



ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిమిత్తం ఇవిఎం ల మొదటి విడత ర్యా%శీ%డమైజేషన్ చేపట్టిన అనంతరం నియోజకవర్గ సెగ్మెంట్ల వారిగా ఇవిఎం లను స్ట్రాంగ్ రూమ్ లకు రవాణాకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి, ఇవిఎం ల ఆన్లైన్ ర్యా%శీ%డమైజేషన్ లో కేటాయించబడిన విధంగా ఆయా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్లను సెగ్మెంట్ల వారిగా వేరుచేసి, ఆయా స్ట్రాంగ్ రూమ్ లకు భద్రత నడుమ రవాణాకు చర్యలు చేపడతామన్నారు.

ఖమ్మం, పాలేరు సెగ్మెంట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, వైరా సెగ్మెంట్ కు సంబంధించి వైరా సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మధిర సెగ్మెంట్ కు సంబంధించి మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి జ్యోతి విద్యాలయం లో స్ట్రాంగ్ రూంలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, మదన్ గోపాల్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిజెపి పార్టీ ప్రతినిధి జివిస్ ఆర్‌వి. విద్యాసాగర్, సిపిఐ (ఎం)పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధులు పాలడుగు టిఆర్. కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో త్రాగునీటి సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి



త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, మిషన్ భగీరథ, మునిసిపల్, ఇర్రిగేషన్, రెవిన్యూ, పంచాయతీ అధికారులతో జిల్లాలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం త్రాగునీటి సరఫరా పర్యవేక్షణకై కార్యదర్శి స్థాయి అధికారిని జిల్లాలకు పంపిందని, దీన్ని బట్టి త్రాగునీటికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత నిస్తుందో తెలుస్తుందని అన్నారు. జిల్లా యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణతో త్రాగునీటి సరఫరాపై ముందుకు వెళుతున్నదని, ఎక్కడెక్కడ సమస్యలు ఉంటే, వెంటనే పరిష్కార చర్యలు చేపడుతుందని అన్నారు. త్రాగునీటి సరఫరాపై వస్తున్న వ్యతిరేక వార్తలపై వెంటనే స్పందించి, పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ నెల 10న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో త్రాగునీటి సరఫరాపై సమావేశం ఉన్నట్లు, అట్టి సమావేశంలో జిల్లాకు కావాల్సిన నీటి విడుదలపై చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు. నీటి సరఫరా పైప్ లైన్ తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను తన దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి అధికారి నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రతివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి త్రాగునీటి సరఫరాపై సమీక్షలు చేస్తున్నారని, అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, జిల్లాలో త్రాగునీటి సరఫరాపై వివరించారు. జిల్లాలో 957 గ్రామీణ అవాసాల్లో 93 త్రాగునీటికై కట్టడాలు, 2250.35 కి.మీ. మేర పైప్ లైన్ ఏర్పాటు ఉన్నట్లు తెలిపారు. ఇందులో 6 ఇంటెక్ వెల్స్, 8 డబ్ల్యుటిపి లు, 54 ఓహెచ్బిఆర్ లు, 6 జిఎల్బిఆర్ లు, 19 సంప్ లు ఉన్నాయన్నారు. జిల్లాలో 1972 బోర్ వెల్స్ ఉండగా, 1627 పనిచేస్తున్నట్లు, 331 మరమ్మత్తులు చేయించినట్లు,14 పాడయినట్లు ఆయన అన్నారు. అదేవిధంగా 10005 హ్యాండ్ పంప్ లు ఉండగా, 7199 పనిచేస్తున్నట్లు, 1887 మరమ్మతులు చేయించినట్లు, 919 పూర్తిగా పాడయినట్లు ఆయన తెలిపారు. ఎస్డీఎఫ్ క్రింద రూ. 502.95 లక్షలతో 209 పనులు, డిఎంఎఫ్టి క్రింద రూ. 610.90 లక్షలతో 249 పనులు త్రాగునీటి సరఫరాకు సంబంధించి చేపట్టినట్లు ఆయన అన్నారు. ఇందులో 35 పనులు పూర్తి కాగా, 111 బోర్ పనులు, 109 పంప్ సెట్ పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా లేనిచోట స్థానికంగా వ్యవసాయ బావులు తదితర నీటి వనరులు అద్దెకు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. హ్యాండ్ పంప్ విడి భాగాలు గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచుతున్నట్లు, అన్ని గ్రామ పంచాయతీల్లో నీటి పరీక్షలకు క్లోరోస్కోప్ లు అందించినట్లు తెలిపారు. ప్రతి మండలంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపిడివో, ఎంపిఒ, ఏఇఇ లు రోజువారి త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 100704 గృహాలకు 69 ఎంఎల్డి ప్రస్తుతం డిమాండ్ వున్నట్లు ఆయన తెలిపారు. మధిర మునిసిపాలిటీలో 6203 ఇంటి కనెక్షన్లకు 5.46 ఎంఎల్డి, సత్తుపల్లి మునిసిపాలిటీలో 6235 ఇంటి కనెక్షన్లకు 5.75 ఎంఎల్డి, వైరా మునిసిపాలిటీలో 9054 ఇంటి కనెక్షన్లకు 5.32 ఎంఎల్డి త్రాగునీటి సరఫరా డిమాండ్ ఉన్నట్లు ఆయన అన్నారు. ట్యా%శీ%కర్ల ద్వారా నీటి సరఫరా ఆవశ్యకత వస్తే, జిల్లాలో గ్రామపంచాయతీ లు, మునిసిపాలిటీల్లో 600 కు పైగా ట్యా%శీ%కర్లు ఉన్నట్లు, వీటిని వినియోగానికి తేనున్నట్లు ఆయన అన్నారు. పాలేరు రిజర్వాయర్ ద్వారా జూన్ వరకు త్రాగునీటి సరఫరాకై 1.74 టీఎంసీ ల నీరు అవసరం ఉంటుందని, ప్రస్తుతం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నుండి వదులుతున్న నీటికి అదనంగా మే మాసంలో మరో టీఎంసీ నీరు అందిస్తే త్రాగునీటి సమస్యలు ఉండవని అన్నారు. వైరా రిజర్వాయర్ నకు జూన్ వరకు త్రాగునీటి అవసరాలకు 0.87 టీఎంసీ నీటి అవసరం ఉందని, నాగార్జున సాగర్ నుండి మే చివరి వారంలో 0.31 టీఎంసీ నీటి సరఫరా చేస్తే సమస్యలు ఉండవని అన్నారు. నీటి వనరులు లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ, త్రాగునీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇర్రిగేషన్, మిషన్ భగీరథ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు సత్యం బాబు ఆధ్వర్యంలో..నున్నా 52 వ,జన్మదిన వేడుకలు

### కల్లూరు లో నున్నాకు ఘన స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





**కల్లూరు ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని కృష్ణా రెస్టారెంట్ ఎదురుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు ఇటుకల కంపెనీ వద్ద శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రామకృష్ణ 52 వ, జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.కల్లూరు నున్నా రామకృష్ణ రాకతో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జై మట్టా,జై పొంగులేటి,జై తుమ్మల,జై భట్టి అంటూ,బారీ నినాదాలతో హెూరెత్తించారు. టపాసులతో మారు మ్రోగించారు. నున్న రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని, బారీ కేక్ కట్ చేసి రామకృష్ణ కు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. నూతన బస్టాండ్ లో ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లను వారు స్వయంగా అందజేశారు.అంతేకాకుండా, పట్టణంలో ఉన్న ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, పాలు,రొట్టె అందజేసి నున్నా తన మానవత్వాన్ని చాటుకున్నారు.అనంతరం నున్నాకి ఏనుగు సత్యంబాబు, నారపరెడ్డి,తోటకూర రామకృష్ణ దారా రంగ,చెరుకూరి అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, వారి నోరు తీపి చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు,మేక సాంబశివరావు మాట్లాడుతూ, నున్నా కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తు చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నున్నా రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన పదవులు అందేలా మనందరం కృషి చేయాలని వేడుకకు వచ్చిన వారిని కోరారు.ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఏనుగు సత్యంబాబు,తోటకూర రామకృష్ణ,చెరుకూరి అనిల్ చిన్నకోరుకొండి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,భూదాటి నారపరెడ్డి,యాసా శ్రీకాంత్, పసుపులేటి శ్రీనివాసరావు, మిమిక్రీ కిషోర్,తోట సుబ్బారావు,కే వి ఆర్,మాజీ గ్రామ సర్పంచ్,మోహన్ నాయక్,మర్లపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వీరబాబు,గుగులోత్ ప్రసాద్, వైకుంటపు బాబురావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి శ్రీనివాస్,మన అప్పిరెడ్డి , యాకూబ్ ఆలి, శ్రీను మేకల సాంబశివరావు , నోటి కృష్ణారెడ్డి,శివాజీ,బొడ్డు తిరుపతిరావు, బొల్లం ఉపేంద్ర, గోపాలరావు,కూరగాయల వెంకటేశ్వరరావు,ఉస్మాన్, ఏనుగుల వెంకటేశ్వరరావు, లాల్ సింగ్,దేవభక్తిని కృష్ణకుమారి,బైర్ల కాంతారావు, దేవవరపు అభిలాష్ ,బత్తుల రాము,పెద్దబోయిన నరసింహారావు,మాడిశెట్టి శ్రీనివాసరావు,బందుల కృష్ణ, బుర్రి వీరయ్య,పెద్దబోయిన వెంకీ,కృష్ణంశెట్టి కొండలు, బొల్లెపోగు రవి,పెద్ద రామకృష్ణ కల్లూరు భువన నిర్మాణ కార్మికుల సంఘం మాజీ యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పాలేరు జలాశయంలో నీటి నిల్వను పరిశీలించిన ప్రభుత్వ కార్యదర్శి కె సురేంద్ర మోహన్

**ఖమ్మం ఏప్రిల్, 5 ప్రజా జ్యోతి**



జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ తెలిపారు. శుక్రవారం పాలేరు జలాశయంలో నీటి నిల్వను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాగర్ జలాలతో నేటి మధ్యాహ్నం వరకు పాలేరు జలాశయం నీటి స్థాయి 11 అడుగులకు చేరిందని, ఇప్పటి వరకు పాయింట్ 5 టి.ఎం.సీ నిరు విడుదల చేయడం జరిగిందన్నారు. మరో పాయింట్ 5 టి.ఎం.సి నీటి విడుదలకు సంప్రదింపులు జరిపి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. త్రాగునీటి అవసరాల మేరకు కొరత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ కలెక్టర్స్ మయాంక్ సింగ్, యూవరాజ్, ఇరిగేషన్ సి.ఇ. విద్యాసాగర్, మిషన్ భగీరథ సి.ఇ.శ్రీనివాస్, ఆర్డిఓ జి.గణేష్, ఇరిగేషన్, మిషన్ భగీరథ ఇ.ఇ.లు మంగళంపూడి వెంకటేశ్వర్లు, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, తహసీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి , ఎస్టి , బీసీ మైనారిటీ మహాసేన ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి

**ఖమ్మం ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**



ఎస్సి , ఎస్టి , బీసీ మైనారిటీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భముగా ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న జగ్జీవన్ రావు విగ్రహమునకు పూలమాలలతో మంద సంజీవరావు ఘనముగా సత్కారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్సి, ఎస్టి, బీసీ మైనారిటీ మహిళా అధ్యక్షురాలు దేవరకొండ కళ్యాణి, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెగ్గళం రాధాకృష్ణ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు కంచర్ల దయాకర్, ఖమ్మం టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక పృథ్వి, ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షుడు చిన్ని దేవిడి , రవి కిరణ్, ఎస్సి, ఎస్టి , బీసీ మైనారిటీ ఎస్సి సెల్ రఘునాధపాలెం మండల అధ్యక్షులు కంచర్ల మోహన్, ఎస్టి సెల్ రఘునాధపాలెం మండల అధ్యక్షులు జోసఫ్ నాయక్ , కూరపాటి సామ్యూల్ , గుండ్ల విజయ భవాని , మర్రి నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని గణముగా నిర్వహించారు.

## వివాహ శుభకార్యానికి హాజరై దంపతులను ఆశీర్వదించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



**ఎరుపాలెం, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:** మండలంలోని మొలుగుమాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు రేళ్ళచర్ల నరసింహారావు-వెంకటేశ్వ రమ్మ ఏకైక కుమారుడు గోపి వివాహ శుభకార్యంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట విక్రమార్క. ఈ వివాహానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరై నూతన వధూవరులు గోపి, లక్ష్మీ మహేశ్వరి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శీలం శ్రీనువాస రెడ్డి, బండారు నరసింహారావు, క్లస్టర్ ఇంఛార్జి కడియం శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటనారాయణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గంటా తిరుపతమ్మ, అనుమోలు కృష్ణారావు, మధిర నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, క్లస్టర్ ఇంచార్జ్ లు యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు, కంచర్ల వెంకట నరసయ్య, మండల నాయకులు వెజండ్ల సాయి, షేక్ ఇస్మాయిల్, గంటా వెంకటేశ్వరరావు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకంగా నిరుపేదలకు చీరలు పంపిణీ

### 11వ వర్ధంతి సందర్భంగా 500 మందికి చీరలు వితరణ



**కల్లూరు ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** తల్లిదండ్రులకు మించిన దైవం లేదని భావించి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ చేస్తున్న బీరవల్లి నరసింహ,పుల్లమ్మ దంపతుల తనయులు ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు,మండల ఎంపీపీ బీరవల్లి రఘు.తన తల్లి బీరవల్లి పుల్లమ్మ 11వ వర్ధంతి సందర్భంగా తమ స్వగ్రామైన యర్రబోయినపల్లిలో శుక్రవారం గ్రామస్తులకు అన్నదానం తో పాటు 500 మంది వితంతువులకు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వ్యక్తిని ఈ లోకానికి పరిచయం చేసేది తల్లిదండ్రులేనని వారి రుణాన్ని ఎన్ని కోట్లు పంచిన తీర్చలేమని అన్నారు.మా జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారు పడ్డ శ్రమ వర్ణనాతీతం. ఉన్నతంగా ఎదిగిన వారి జ్ఞాపకాలను మరువలేకనే ప్రతి ఆడపడుచులో మా తల్లిని, ప్రతి వ్యక్తి లో తండ్రి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గత 11 సంవత్సరాలుగా మాకు చేతనయినంత ఆర్థిక సహాయం తో పాటు నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో వారి జ్ఞాపకార్థం మరెన్నో సేవా కార్యక్రమాలను చేయాలని తెలిపారు.

## అడపా అనిల్ ఆధ్వర్యంలో రామకృష్ణ జన్మదిన వేడుకలు

**తల్లాడ, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి న్యూస్):**
లిజిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నున్నా రామకృష్ణ జన్మదిన వేడుకలను శుక్రవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం అనిల్ చౌదరి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందటానికి రామకృష్ణ చేసిన సేవలను వివరించారు. ఆయన రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, నున్న రామారావు, వారాల అజయ్, నున్న వెంకటేశ్వరరావు, ప్రకాష్, మస్తాన్, పాల్గొన్నారు.